ప్రజలతో నిరంతరం

ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు **నిత్యం ప్రజలతోనే** మమేకమయ్యారు. అన్నివేళలు వారితోనే ఉంటూ వారి సమస్యలు **తెలుసుకుంటూ** వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం**గా చేపట్టిన** జగనన్న సురక్ష కార్యక్రమంతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం, జగ**నన్నకు** చెబుదాం వంటి కార్యక్రమాల ద్వారా గిరిజన గ్రామాల్లో కొండలు, గుట్టలు **ఎక్కి వాగులు,** వంకలు దాటి గిరిజనుల గడపల వద్దకే వెళ్లి వారితో మమేకమయ్యారు. ఏదైన **సమస్య** వస్తే వైఎస్సార్‌సీపీ నాయకుడికి, కార్యకర్తలు, ఆ పార్టీ శ్రేణులకు తెలియజేస్తే **సులువుగా** పరిష్కారమవుతుంది అనే నమ్మకానికి గిరిజనులు వచ్చారు. ఇదే లక్ష్యంతో **టీడీపీ చేపట్టిన** బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ, మన రాష్ట్రానికి ఇదేం కర్మ, ఇంటిం**టికీ టీడీపీ** వంటి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కానీ పాడేరు నియోజకవర్గం**లో టీడీపీ ఐదు** వర్గాలుగ విడిపోయారు. మొక్కుబడిగా కూడా గ్రామాలను సందర్శించి **వారి సమస్యలు** తెలుసుకున్న పాపాన పోలేదు. ఐదేళ్ళ పాటు వర్గపోరుకే టీడీపీ నాయకులు **అధిక ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో ప్రస్తుతం గిరిజనులు టీడీపీను నమ్మే స్థితిలో లేరు.**


చింతపల్లి మండలం మావోయిస్ట్ ప్రభావిత కోరుకొండ గ్రామాల్లో గెడ్డలు దాటుకుంటూ కాలినడకన పర్యటిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి (ఫైల్)


లగిసపల్లిలో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్


అత్యాధునిక హంగులతో పాడేరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి భవనం

- ఐదేళ్ల ప్రయాణం.. అనునిత్యం గిరిజనులతోనే వైఎస్సార్‌సీపీ నేతలు
- ప్రధాన సమస్యల గుర్తింపు.. పరిష్కారానికి ప్రత్యేక చొరవ
- ప్రజా సమస్యలు పట్టని టీడీపీ.. వర్గపోరుకే ప్రాధాన్యం
- జగనన్న పాలనపై అడవిబిడ్డల హర్షాతిరేకం

పాడేరు : పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంతగానో కృషి చేశారు. ప్రజల సమస్యల పరిష్కరించకుండా ప్రతిపక్ష టీడీపీ నాయకులు ప్రేక్షకపాత్ర పోషించారు. వైఎస్సార్‌సీపీ నేతలు మాత్రం ఐదేళ్ల పాటు తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారు. గుర్తించిన సమస్యలు పరిష్కరించి వాటిని పరిష్కారించి ప్రజలకు మరింత చేరువయ్యారు. టీడీపీ చేపట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంతో పాటుగా రాష్ట్రానికి ఇదేం ఖర్మ, ఇంటింటికి టీడీపీ కార్యక్రమాలు నియోజకవర్గంలో మొక్కుబడిగా మాత్రమే సాగింది. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాత్రం అడపాదడపా గ్రామాలను అప్పుడప్పుడు సందర్శించిన

వైఎస్సార్‌సీపీ చేపట్టిన కార్యక్రమాలు : గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం	
సందర్శించిన గ్రామ సచివాలయాలు	: 99
పంచాయతీలు	: 108
గ్రామాలు	: 1038
ప్రజలతో మమేకమైన రోజులు	: 217
నిధులు :	రూ. 39. 60కోట్లు

టీడీపీ చేపట్టిన కార్యక్రమాలు : బాబు ష్యూరిటీ భవిష్యతకు గ్యారంటీ, రాష్ట్రానికి ఇదేం కర్మ, ఇంటింటికి టీడీపీ

గుర్తించిన సమస్యలు : వర్గపోరుతో ఎవరికి వారే కావడంతో ప్రజలకు దూరమయ్యారు

ఫలితం : శూన్యం

ప్రస్తుత టీడీపీ పరిస్థితి : టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ప్రకటనతో వర్గపోరు కొనసాగుతుంది. ఉమ్మడి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి మధ్య ఆదిపత్య పోరు కొనసాగుతోంది.


ట్రాక్టర్ నడుపుతున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పక్కన జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర

దాఖాలాలు ఉన్నప్పటికి మిగిలిన నాయకులు మాత్రం ఒక్కరోజు గిరిజన గ్రామాలను సందర్శించలేదు. వీరంతా ప్రజా సమస్యలు తెలుసుకోవడం కన్నా వర్గపోరు, గ్రూపు రాజకీయాలకు మాత్రమే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, మాజీ జీసీసీ చైర్మన్ ఎంవీఎస్ ప్రసాద్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, మాజీ అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు, సీనియర్ నాయకుడు బొర్రా నాగరాజు, మూడు నెలలు పార్టీలోకి వచ్చిన కిల్లు వెంకట రమేష్‌నాయుడులు వర్గాలుగా విడిపోయారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ వర్ధంతి జయంతి కార్యక్రమాలతో పాటు పలు పార్టీ కార్యక్రమాలను వర్గాలుగానే నిర్వహించారు. నేతలెవ్వరూ గ్రామాలను సందర్శించలేదు. టీడీపీ వల్ల తమకు ఒరిగిందేమి లేదని గిరిజనులు బాహాటంగానే ప్రకటిస్తున్నారు. నియోజకవర్గంలోని టీడీపీ క్యాడర్ ఐదేళ్ల కాలమంతా వర్గపోరుకే పరిమితమయ్యారు.

1038 గిరిజన గ్రామాల సందర్శన :

వైఎస్సార్‌సీపీ నాయకుల విషయానికి వస్తే నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఐదేళ్ల పాటు నిత్యం ప్రజలతో మమేకమయ్యారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని 1038 గ్రామాల్లో 217 రోజుల పాటు ఇంటింటా సందర్శించారు. ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారంతో పాటు అందరకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నారు. మైదాన ప్రాంతాలకు భిన్నంగా ఏజెన్సీలో ఒక్కో గ్రామ సచివాలయానికి రూ.40లక్షల చొప్పున సుమారు రూ.38కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఆయా నిధులతో ఇప్పటికే సుమారు రూ.75 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు నిర్మాణ దశలో ఉన్నాయి త్వరలో పూర్తి కానున్నాయి. ఇక ప్రతిపక్ష టీడీపీ విషయానికొస్తే బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ, రాష్ట్రానికి ఇదేం కర్మ, ఇంటింటికి టీడీపీ కార్యక్రమాలు ఆ పార్టీకి ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. టీడీపీ చేపట్టిన కార్యక్రమాల వలన తమకు ఒరిగిందేమి లేదని గిరిజనులు బాహాటంగా ప్రకటిస్తున్నారు. టీడీపీ క్యాడర్ ఐదేళ్ల కాలమంతా వర్గపోరుకే పరిమితమయ్యారు.

కరోనా సంక్షోభంలోనూ ముఖం చాటేసిన ప్రతిపక్షాలు

2020లో కరోనా విలయ తాండవం చేసిన సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు పత్తా లేకుండా పోయారు. అంతకుముందు ఎమ్మెల్యేగా పనిచేసిన గిడ్డి ఈశ్వరి సైతం సంక్షోభ సమయంలో ప్రజలకు ముఖం చాటేశారు. జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ వలంటీర్లు ప్రాణాలకు తెగించి కరోనాలో ప్రజలకు విశేష సేవలందించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మితో పాటు పార్టీ శ్రేణులంతా ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజా సేవలందించేందుకు గ్రామాల్లో తిరిగి కరోనా బాధితులకు ఆపన్నహస్తం అందించారు. కరోనా విలయ తాండవం చేస్తున్న సమయంలో ఎక్కడ పత్తాలేని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో తమ పార్టీకి ఓటేయాలంటూ గ్రామాల్లో తిరగడం పట్ల ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఐదేళ్లలో ప్రజల ఇబ్బందులను పట్టించుకున్న దాఖలాలు లేవని తీరా ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓట్ల కోసం వేట ఆరంభించారంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని జగనన్న సర్కారు నెరవేర్చిందని, మళ్లీ ఈ దఫా కూడా జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకుంటామంటూ గిరిజనులు ముక్తకంఠంతో చెబుతున్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు

1. పాడేరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 99 గ్రామ సచివాలయల భవనాల్లో సుమారు 60 గ్రామ సచివాలయ భవనాలు, మరో 40 రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు పూర్తయి అందుబాటులో ఉన్నాయి. నియోజకవర్గంలోని చింతపల్లి మండల కేంద్రంలో సుమారు రూ.80లక్షలతో వైఎస్సార్ అగ్రీ టెస్టింగ్ ల్యాబ్‌ను నిర్మించారు. ఒక్కో గ్రామ సచివాలయానికి రూ.40లక్షల చొప్పున మొత్తం 99 గ్రామ సచివాలయాల్లో రూ.39కోట్ల 60లక్షలతో గ్రామాల్లో ప్రధానంగా తాగునీటి సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రై నేజీల నిర్మాణం చేపట్టారు.
2. ప్రస్తుతం చింతపల్లిలో 25 పడకలతో ఓ సామాజిక ఆస్పత్రి అందుబాటులో. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సుమారు రూ.22కోట్లతో 100 పడకల ఏరియా ఆస్పత్రిను నిర్మిస్తున్నారు. ఈ పనులు కూడా చకచక సాగుతున్నాయి.
3. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రూ.5కోట్ల నిధులతో 5కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు.
4. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమైన జి.మాడుగుల కిల్లంకోట ప్రాంతానికి కనీస రోడ్డు, రవాణా సౌకర్యం ఉండేది కాదు. దీంతో ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు గుర్రాలనే రవాణా సాధనాలుగా ఉపయోగించేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ గ్రామాలను ఎమ్మెల్యే తొలిసారిగా సందర్శించి సుమారు రూ.4కోట్లతో వంతెన నిర్మాణంతో పాటు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పనులు శరవేగంగా సాగుతున్నాయి.

నియోజకవర్గం : పాడేరు	
మండలాలు : పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు	
గ్రామ పంచాయతీలు	: 109
గిరిజన గ్రామాలు	: 1124
గ్రామ సచివాలయాలు	: 99
విస్తీర్ణం చదరపు కిలోమీటర్లు	: 12251
జనాభ	: 2,98,320
ఓటర్లు	: 2,41,445


గిరిజనులతో మమేకమవుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు


జీకే వీధి మండలం దాములనాపల్లిలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం


మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కిల్లంకోటలో కోడిమామిడి వద్ద నిర్మిస్తున్న హై లెవెల్ వంతెన


చింతపల్లిలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆస్పత్రి భవనం


అమ్మవారి దారకొండ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో శివారు గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి (ఫైల్)


గొందిపాకల పంచాయతీ శివారు చిక్కుడుబుడ్డి గ్రామంలో నిర్మించిన తారురోడ్డు





చింతపల్లి మండలం అంతర్ల గ్రామంలో నాడు అధ్వానంగా ఉన్న రహదారి .. నేడు సీసీ రోడ్డు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వై.రామవరం: మండల కేంద్రం మినహా మండలంలోని మిగిలిన గ్రామాల్లో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ డీఈఈ బి.దివాకర్ చెప్పారు. విద్యుత్ లైన్లు మరమ్మతు, ట్రీ కటింగ్ పనుల నిమిత్తం 70 గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అడ్డతీగల: విద్యుత్‌లైన్లు మరమ్మత్తుతో పాటు చెట్ల కొమ్మలు తొలగింపు పనుల నిమిత్తం బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటల వరకూ ఎల్లవరం ఫీడర్ పరిదిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో డిఇ దివాకర్ తెలిపారు. ఎల్లవరం ఫీడర్ కింది ఉన్న భీముడుపాకలు, పాపంపేట, ఎల్లవరం, మట్లపాడు, తిమ్మాపురం, మద్రివీడు, గొండోలు, కోనలోవ, వీరభద్రపురం, గొరయ్యపేట, కొట్టంపాలె, నాయుడుపాకలు, బొంగరాలపాడు, ఉప్పలపాడు, గడిచిన్నంపాలెం గ్రామాలకు ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

వై.రామవరం: స్థానిక పోలీసుస్టేషన్‌లో ఉన్న సీఆర్‌పీఎఫ్ డి-42 బెటాలియన్ బలగాలు, పోలీసులు మంగళవారం మొక్కలు నాటారు. బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ అధ్యక్షతన అసిస్టెంట్ కమాండెంట్ ఎం.ఎల్.నాయుడు స్థానిక పోలీసు స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో చెట్లు నాటారు. మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ కలుగుతుందని, అందరూ మొక్కలు నాటాలన్నారు. ఎస్‌ఐ ఎం.సంతోష్‌కుమార్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న అసిస్టెంట్ కమాండెంట్ నాయుడు

ఓటు హక్కుపై అవగాహన

వై.రామవరం: మండలంలోని పులిమెట్ల గ్రామంలో గుర్తేడు ఎస్‌ఐ పి.సాయికుమార్ మంగళవారం పర్యటించారు. గ్రామస్తులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు. ఎటువంటి అసాంఘిక కార్యకలపాలకు పాల్పొడొద్దన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం గుర్తేడు, పాతకోట ప్రధాన రహదారిలో అనుమానస్పద ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు.

న్యాయవాది ప్రేమ్‌చంద్‌కు నివాళి

అరకులోయటౌన్: పట్టణంలో పాతపోస్టాఫీసు కాలనీలో మంగళవారం న్యాయవాది బూర్జ ప్రేమ్‌చంద్(రాజా) జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి నివాళులర్పించారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. నివాళులర్పించిన వారిలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు మురళీమోహన్, న్యాయవాది ప్రభాకర్ తదితరులున్నారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్‌కు సన్మానం

జి.మాడుగుల: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించినందుకు ప్రిన్సిపాల్ ఉబ్బేటి సాయి ప్రసన్నను మంగళవారం పాడేరు కెజీబీవీలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. మండలంలో జీ.ఎం.కొత్తూరు గ్రామంలో గల కెజీబీవీలో 31 మంది ఇంటర్ పరీక్షలకు హాజరుకాగా అందులో 30మంది విద్యార్థినులు (97శాతం) ఉత్తీర్ణత సాధించారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించినందుకు ఆమెను జిల్లా విద్యాశాఖ అధికారులు శాలువ కప్పి బొకే అందించి ఘనంగా సన్మానించారు.


కెజీబీవీ ప్రిన్సిపాల్ సాయి ప్రసన్నని సన్మానిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

నేడు కన్నవరంలో ఉచిత వైద్య శిబిరం

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీ కన్నవరంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సీఐ వెంకటరమణ, మంప ఎస్‌ఐ లోకేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. మంప స్టేషన్ పరిధిలో ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

ఏఎన్‌ఎంలకు శిక్షణ

కూనవరం: స్థానిక సీహెచ్‌సీ(కోతులగుట్ట)లో ఎంఎల్‌హెచ్‌పీ, సచివాలయం ఏఎన్‌ఎంలకు బుధవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హిమోగ్లోబిన్ మీటర్ వినియోగం, ఇతర సేవలపై అవగాహన కల్పించారు. హిమోగ్లోబిన్ శాతం కౌంటింగ్, సుగర్ లెవెల్ తదితర అంశాలను హైదరాబాద్ నుంచి వచ్చిన ట్రైనీలు వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సినీ నటి ఖుష్బూ ప్రచారం

అరకులోయ టౌన్: దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధాని మోదీకి అండగా నిలవాలని బీజేపీ జాతీయ కార్యదర్శి, సినీ నటి ఖుష్బూ అన్నారు. మంగళవారం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారానికి అరకులోయ వచ్చిన ఆమె ఎన్టీఆర్ మైదానం నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు రోడ్ షో నిర్వహించారు. 2047 నాటికి స్వతంత్ర భారతం 100 సంవత్సరాలు పూర్తి చేసుకునే సందర్భంగా భారతదేశం అన్నింటా ముందు ఉండాలని, భావితరాల కోసం ప్రధాని మోదీ ఇప్పటి నుండే ఆలోచిస్తున్నారన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం, కాంగ్రెస్ నేతల ప్రచారం


అడ్డతీగలలో ప్రచారం చేస్తున్న సీపీఎం నేతలు

అడ్డతీగల: మండల కేంద్రంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామారావు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ముంచంగిపుట్టు: దారెల, కిలగాడ గ్రామాల్లో అరకు కాంగ్రెస్ అభ్యర్థి శెట్టి గంగాధర్‌స్వామి ప్రచారం నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు భరోసా


బాకూరులో గ్రామస్తులతో వైఎస్సార్‌సీపీ నాయకులు


బొండం గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు

అరకులోయ రూరల్/డుంబ్రిగుడ (అరకులోయటౌన్)/ముంచంగిపుట్టు/హుకుంపేట: అరకు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే పేదలకు భరోసా కలుగుతుందని, వారి జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు మోసపూరిత ప్రకటనలు, హామీలను నమ్మొద్దన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను గెలిపించాలని కోరారు. అరకులోయలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, సర్పంచ్ భాస్కర్‌రావు, ఎంపిటీసీ సభ్యులు ఆనంద్ కుమార్, రాంచందర్, సత్రుగున్ పాల్గొన్నారు. డుంబ్రిగుడలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కిముడు హరి, వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, పీఏసీఎస్ చైర్మన్ మొద్దు తదితరులు పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మీ, జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ జగబంధు తదితరులు పాల్గొన్నారు. హుకుంపేటలో మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సింహాచలం, జేసిఎస్ మండల కన్వీనర్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నబ్బిపాల్గొన్నారు.

పాడేరు/జి.మాడుగుల/కొయ్యూరు/సీలేరు/ చింతపల్లి రూరల్: పాడేరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, పార్టీ మేనిఫెస్టోపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్‌తోనే గిరిజనుల అభ్యున్నతి సాధ్యమన్నారు. ఏళ్ల తరబడి సమస్యలు జగనన్న ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. చంద్రబాబు అబద్ధపు హామీలను నమ్మొద్దని, జనసేన, బీజేపీ, ఇతర ప్రతిపక్ష పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. సీఎం జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు అందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలియజేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. పాడేరులో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, సర్పంచ్‌లు అప్పలకొండ, రాంబాబు, చిట్టిబాబు, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగులలో వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, పార్టీ ఎస్టీ సెల్ కార్యదర్శి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండం నాయుడు, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, ఐసరం హనుమంతరావు, సీదరి కొండబాబు తదితరులు పాల్గొన్నారు. కొయ్యూరులో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ కొప్పు రాజులమ్మ, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్, జిల్లా పార్టీ కార్యదర్శి గాడి సత్యనారాయణ, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సుమర్ల సూరిబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు గంగాధర్, సూరిబాబు, గోవర్ధన్ గిరి, సర్పంచ్‌లు బాలకృష్ణ,నూకాలమ్మ, సన్యాసిరావు, నాయకులు అచ్చిరాజు, శేఖర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సీలేరులో నాయకులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యుడు పిల్లా సాంబమూర్తి, సర్పంచ్‌లు రామకృష్ణ, దుర్జో తదితరులు పాల్గొన్నారు. చింతపల్లిలో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు, జెసీఎస్ కన్వీనర్ గణబాబు, తదితరులు పాల్గొన్నారు.


కిందుగూడలో ప్రచారం నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, నేతలు


లక్క గ్రామంలో ప్రచారం చేస్తున్న నేతలు


గ్రామంలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు


జి.మాడుగులలో ప్రచారం చేస్తున్న నేతలు


నడింపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


అన్నవరంలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, నేతలు


సీలేరులో ప్రచారం చేస్తున్న నాయకులు